ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 85 | పేజీలు: 5 | వెల: రూ.3/- | బుధవారం 8 జులై 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# ప్రధానికి ఇండోనేసియా అత్యున్నత పురస్కారం

## రామాయణ కాలం నుంచి భారత్-ఇండోనేసియాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు: మోడీ

**మోడీ పథకాలను కాపీ కొడుతున్నాను**

**ఆయన పథకాలకు కాపీ రైట్ లేకపోవడం నా అదృష్టం: ఇండోనేషియా ప్రధాని**

**మిత్రుల మధ్య కాపీరైట్లు ఉండవన్న మోడీ ఇండోనేషియా**

**పార్లమెంటులో ప్రసంగించిన ప్రధాని మోడీ**

**మిత్రులు మధ్య కాపీరైట్ ఉండదంటూ మోడీ చమత్కారం**



**న్యూఢిల్లీ, జులై 7 (ప్రభాత ఉదయం)**

రామాయణ కాలం నుంచి భారత్-ఇండోనేసియాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ బంధాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడానికి ఇరుదేశాలు కృషి చేస్తున్నాయన్నారు. అక్కడి పార్లమెంటులో మోదీ ప్రసంగిస్తూ . ఇరుదేశాల మధ్య బలమైన సహకారం ఇండో-పసిఫిక ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సుకు దోహదపడుతుందన్నారు. ఇండోనేసియా ఎన్నికల వ్యవస్థను ఆధునీకరించడంలో సహాయపడటానికి, ప్రత్యేకమైన ఎలక్ట్రానిక ఓటింగ్ మెషీన్ల అభివృద్ధికి భారత్ సాయం చేస్తుందన్నారు. పహల్గాం ఉగ్ర ఘటన సమయంలో భారత్‌కు అండగా ఉన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే, భారత ప్రభుత్వ పథకాలను కాపీ కొట్టామని ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో అంతకుముందు చెప్పిన విషయాన్ని ప్రస్తావించిన మోదీ స్నేహితుల మధ్య 'కాపీరైట్‌లు' ఉండవని నవ్వుతూ వ్యాఖ్యానించారు. జకార్తాలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో అధ్యక్షుడు ప్రబోవో మంగళవారం మాట్లాడుతూ ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించారు. ఎన్నో ఏళ్లుగా మోదీని నిశితంగా గమనిస్తున్నానని.. ఆయన చేపట్టిన అనేక కార్యక్రమాలు, పథకాలను కాపీ కొట్టానని అన్నారు. రెండు దేశాల్లో జనాభా ఎక్కువ ఉండడం, ప్రకృతి విపత్తులు వంటి సమస్యల ..మిగతా 2లో



### తెలంగాణ అభివృద్ధిలో మహిళలు,
# పిల్లలదే కీలక పాత్ర

**మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని**

**గర్భిణీల నుంచి పిల్లలకు 6 ఏళ్లు వచ్చే వరకు పౌష్టికాహారం**

**నాచారంలో బాలామృతం ప్లాంట్ ప్రారంభంలో సిఎం రేవంత్**

**హైదరాబాద్, జులై 7 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ సమాజ అభివృద్ధిలో మహిళలు, పిల్లల పాత్రే అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. నాచారంలో 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన బాలామృతం ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గర్భిణీల నుంచి పిల్లలకు 6 ఏళ్లు వచ్చే వరకు పౌష్టికాహారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులందరికీ బ్రేక్‌ఫాస్ట్, లంచ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నాణ్యతను పరిశీలించేందుకు ప్రభుత్వ స్కూళ్లలోనే టీచర్లు కూడా బ్రేక్‌ఫాస్ట్, లంచ్ చేయాలని సీఎం నిర్ణయించారు. ఇక్కడ తయారు చేసే బాలమృతం ఇతర రాష్ట్రాలకు కూడా సరఫరా చేసే విధంగా ప్లాంట్ రూపొందిందని అన్నారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి ఆరేళ్లపాటు బాలామృతం పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా సీఎం తెలిపారు. నాలుగైదు రాష్ట్రాలకు సరఫరా చేసేలా ఈ పాంట్ అభివృద్ధి చెందుతుందన్నారు. పిల్లలకు ఓట్లు లేకపోయినా.. వారి భవిష్యత్ పట్ల తమ ప్రభుత్వానికి శ్రద్ధ ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళల సంక్షేమంపై మాట్లాడుతూ.. ప్రజా పాలన వచ్చిన 48 గంటల్లోనే ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించామని, దీనివల్ల పనిచేసే మహిళలకు నెలకు 10 వేల వరకు ఆదా అవుతోందని ..మిగతా 2లో

# ఇది నిర్వాకం కాదు... విధ్వంసం

## మీరు తప్పుచేసి.. మాపై ఎదురుదాడా?

**కాళేశ్వరం కట్టిన ఏడాదికే బయటపడ్డ లోపాలు**


**స్వయంగా ఇంజినీర్ లేఖ రాసినా.. పట్టించుకోలేదు**

**అందుకే మూడేళ్లకే కూలేశ్వరం అయింది**

**మీరు చేసిన తప్పులకు.. ప్రజలకు శిక్ష పడొద్దు**

**మరమ్మతు బాధ్యతలు మీకు ఎందుకు అప్పగించాలో వివరించాలి**

**కేసీఆర్‌పై విరుచుకుపడ్డ సీఎం రేవంత్‌రెడ్డి**




**హైదరాబాద్, జులై 7 (ప్రభాత ఉదయం)**

కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో కేసీఆర్ ఆలోచనలు మారాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఊరు, పేరు, అంచనాలు, మార్చి నిధులు కొల్లగొట్టడానికి ఆయన పెద్ద ప్లాన్ వేశారని ఆరోపించారు. ప్రజాభవన్‌లో నీటిపారుదల ప్రాజెక్టులపై సీఎం పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్‌పై కేసీఆర్ విశ్రాంత ఇంజినీర్ల కమిటీ వేశారని, మేడిగడ్డ బ్యారేజ్ నిర్మించినా నిలబడదని ఆ ఇంజినీర్లు స్పష్టంగా చెప్పారని అన్నారు. వేమనపల్లి వద్ద బ్యారేజీ నిర్మిస్తే కొంతమేర ఫర్వాలేదని చెప్పారు. విశ్రాంత ఇంజినీర్లు ఇచ్చిన నివేదికను కేసీఆర్ పక్కన పెట్టారు. ఆయనకు కావాల్సిన విధంగా నివేదిక ఇవ్వాలని వ్యాప్కోస్‌కు చెప్పారు. రూ.38వేల కోట్ల ప్రాజెక్టు అంచనాను ..మిగతా 2లో



### తన శాఖలో జోక్యం చేసుకోవడంపై
## కొండా సురేఖ అభ్యంతరం

**కడియం శ్రీహరి తీరుపై తీవ్ర ఆగ్రహం**

**సిఎం రేవంత్‌కు ఫిర్యాదు చేసిన మంత్రి**

**హైదరాబాద్, జులై 7 (ప్రభాత ఉదయం)**

స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీరుపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న నన్ను , నా కార్యాలయాన్ని పూర్తిగా విస్మరించి, ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కడియం శ్రీహరి కమిషనర్ ఆఫీస్‌లో అధికారిక సమీక్షా సమావేశం నిర్వహించారని ఆమె ఫిర్యాదు చేశారు. మాస్టర్ ప్లాన్లు, శాఖాపరమైన నివేదికలపై ఆదేశాలు జారీ చేయడం మంత్రి పరిధిలోని అంశమని, అలాంటపడు ఒక ఎమ్మెల్యే దేవాదాయ శాఖ అధికారులను పిలిచి ఎలా ఆదేశిస్తారని సురేఖ ప్రశ్నించారు. కడియం శ్రీహరి ..మిగతా 2లో

# ధరణి అక్రమాలపై సిట్

**చర్యలు తీసుకునే యోచనలో ప్రభుత్వం**

**హైదరాబాద్, జులై 7 (ప్రభాత ఉదయం)**

ధరణి పోర్టల్‌లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. భూ రికార్డులు, రిజిస్ట్రేషన్లలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకోసం విజిలెన్స్ విభాగం ద్వారా లేదా ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి విచారణ జరిపించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే వెలుగులోకి వస్తున్న అక్రమాలపై ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. భూమి యజమాని వేలిముద్ర, ఓటీపీ ధ్రువీకరణ లేకుండానే రిజిస్ట్రేషన్లు జరిగినట్లు ఆరోపణలు రావడం కలకలం రేపుతోంది. భద్రతా వ్యవస్థలను బైపాస్ చేస్తూ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లను వినియోగించి లావాదేవీలు నిర్వహించినట్లు ప్రాథమిక సమాచారం వెల్లడిస్తోంది. అంతేకాకుండా విదేశాల్లో ఉన్న భూ యజమానులకు తెలియకుండానే వారి పేర్లలో మార్పులు చేసిన ఘటనలు కూడా వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణకు ఆదేశించనున్నట్లు తెలుస్తోంది. ధరణి పోర్టల్‌లో జరిగిన సుమారు రూ.8 లక్షల లావాదేవీలకు సంబంధించిన ఆడిట్ పక్రియ పూర్తయినట్లు తెలుస్తోంది. ఈ పరిశీలనలో దాదాపు 22 వేల రిజిస్ట్రేషన్లలో తేడాలు ఉన్నట్లు సమాచారం. అలాగే 'ఘోస్ట్ ఐడీలు' ..మిగతా 2లో

# టెక్నాలజీ దిశగా తెలంగాణ పోలీస్

**పోలీస్ యూనిఫాం ధరించడం అదృష్టంగా భావించాలి**

**ఇకపై ఎఫెక్టివ్ స్మార్ట్ పోలీసింగ్ యూజింగ్**

**బేసిక్ పోలిసింగ్ పై దృష్టి కీలక సంస్కరణలపై దిశా నిర్దేశం**

**సమీక్షా సమావేశంలో డీజీపీ సివి ఆనంద్**




**హైదరాబాద్, జులై 7 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ స్మార్ట్ పోలీసింగ్ – యూజింగ్ టెక్నాలజీ' అనే లక్ష్యంతో పోలీస్ అధికారులు ముందుకు సాగాలని రాష్ట్ర డీజీపీ సివి. ఆనంద్ అన్నారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం జిల్లాలో శాంతిభద్రతలు సమీక్ష సమావేశం నిర్వహించారు. నేరాల నియంత్రణలో పకడ్బందీ చర్యలు, బేసిక్ పోలిసింగ్ పై దృష్టి, కీలక సంస్కరణలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్బంగా డీజీపీ మాట్లాడుతూ పోలీస్ ..మిగతా 2లో

# దేశమంతా తెలంగాణ రోడ్లవైపు చూసేలా అభివృద్ధి

**ఇబ్రహీంపట్నం ప్రజలతో నాకు ప్రత్యేక అనుబంధం**

**ఆ అనుబంధంతోనే రూ.338కోట్లతో రహదారుల నిర్మాణం**

**మరోసారి అవకాశం కల్పిస్తే పూర్తిస్థాయిలో అభివృద్ధి.**

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి...**

**ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి**

**తొర్రూర్ లో శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి**

2



# ఇది నిర్వాకం కాదు... విధ్వంసం

**మొదటి పేజీ తరువాయి...**

రూ.81వేల కోట్లకు పెంచారు. ఆ తర్వాత ప్రాజెక్టు అంచనా రూ.1.47 లక్షల కోట్లకు పెరిగిందని కాగ్ నివేదిక ఇచ్చింది. ప్రాజెక్టు కింద ఆయకట్టు, నీళ్లు సహా ఏదీ పెరగలేదు. డిజైన్, ప్రణాళిక, నాణ్యత పాటించి ఉంటే చర్చించే పరిస్థితి వచ్చేది కాదు. కాళేశ్వరం ప్రాజెక్టు తన బ్రెయిన్ చైల్డ్ అని కేసీఆర్ స్పష్టంగా చెప్పారు. ప్రాజెక్టు చేపట్టిన ఏడాదిలోనే నిర్మాణంలో లోపాలు బయటపడ్డాయి. మేడిగడ్డ వద్ద సీసీ బ్లాకులను సరి చేయాలని ప్రాజెక్టు ఈఈ రమణారెడ్డి 2020లో లేఖ రాశారు. ఈఈ లేఖ పట్టించుకోకుండా ప్రాజెక్టు సంస్థ మరమ్మతులు చేపట్టలేదు. గోదావరి వరదకు 2022లో కన్నెపల్లి పంపుహౌస్‌లు మునిగాయి. పట్టించుకోక పోవడం వల్ల 2023లో కాళేశ్వరం పిల్లర్లు కూలాయి. బ్యారేజీల నిర్మాణానికి ముందు భూ పరీక్షలు చేయలేదు. ఇసుక మేటలపై నిర్మించడం వల్ల నిల్వ చేసిన నీటి ఒత్తిడికి బ్యారేజీ కుంగింది. నాలుగు పిల్లర్లు కుంగిపోతే ఏమవుతుందని కేసీఆర్ విమర్శిస్తున్నారు. గోదావరి జలాల ఎత్తిపోతలకు మేడిగడ్డ బ్యారేజీ వెన్నుపూస లాంటింది. వెన్నుపూస దెబ్బతింటే చేసేదేమీ లేదు. నీళ్లు అలా వస్తే ఇలా పోతాయి. 80 వేల పుస్తకాలు చదివిన మేధావి మూడేళ్లలో కట్టిన కాళేశ్వరం కూలింది. ప్రాజెక్టు కూలిందని మహదేవ్‌పూర్ పీఎస్‌లో కేసు పెట్టిందే కేసీఆర్ ప్రభుత్వం. వారం రోజులు ఇస్తే తడాఖా చూపిస్తానని సవాళ్లు విసు-రుతున్నారు. కేసీఆర్, మిడిమిడి జ్ఞానం ఉన్నవారిని పంపితే ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. తెలంగాణ ఉద్యమం ముసుగులో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు. తెలంగాణ ఉద్యమంలో ముందున్న కోదండరామ్, ప్రొఫెసర్ యాదగిరి వంటి వారిని దగ్గరకు రానివ్వలేదు. తాటిచెట్టులా పెరిగితే సరిపోదు. తలకాయలో గుజ్జు ఉండాలి. ఎల్‌నినో వల్ల వర్షాలు, వరదలు, తుపానులు లేవు. వర్షాలు రాకపోయినా మేడిగడ్డలో నీళ్లు ఎత్తిపోసేలా కట్టారని చెబుతున్నారు. ఎల్‌నినో వల్ల వర్షాలు రాకపోతే వరదలు ఎలా వస్తాయి. ఎలా ఒడిసిపట్టాలి. కేసీఆర్‌ది ఆర్థిక ఉగ్రవాద కుటుంబం. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఆర్థిక ఉగ్రవాదులు. కాళేశ్వరం అంశంపై కేసీఆర్ లేఖ రాస్తే శాసనసభలో చర్చిద్దాం. కాళేశ్వరాన్ని వారం రోజులు కాదు మూడేళ్లు కేసీఆర్‌కే అప్పగిస్తాం. ఎల్ అండ్ టీ, కాంట్రాక్టర్లను తీసేసి మేజర్ కాంట్రాక్టర్‌గా కేసీఆర్‌కే అప్పగిస్తాం. కేసీఆర్ వాదనలో బలం ఉంటే, ఏ తప్పూ చేయకపోతే సభకు రావాలి. కేసీఆర్ ఎప్పుడు కోరితే అప్పుడు స్పీకర్‌ను రిక్వెస్ట్ చేసి సభ పెడతా. వారు కోరుకున్నన్ని రోజులు శాసనసభ సమావేశాలు నిర్వహిస్తాం. కేసీఆర్‌ను ప్రత్యేకంగా మండలికి కూడా అనుమతిస్తాం. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఒకేసారి సంయుక్త సమావేశాలు నిర్వహిస్తాం. నిపుణులు, అడ్వకేట్ జనరల్‌ను సభకు పిలిచి జాయింట్ సెషన్ నిర్వహిద్దాం. కాళేశ్వరంపై ప్రాజెక్టుపై కూలంకషంగా చర్చిద్దాం. కేసీఆర్ చేసిన తప్పులకు తెలంగాణ ప్రజలకు శిక్ష పడకూడదు. రాష్ట్ర ప్రజలు కట్టిన పన్నులు గోదావరి పాలు కాకూడదు. మూడు బ్యారేజీలు ఉపయోగపడి ఉంటే, రాత్రింబవళ్లు ఉండి పూర్తి చేసేవాళ్లం. నిజంగా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో అసహనంగా ఉన్నాం. నేరగాళ్లను శిక్షించలేక పోతున్నాం, ప్రాజెక్టును వినియోగంలోకి తీసుకురాలేకపోతున్నామనే బాధ ఉంది. ప్రజలు ఉరితీయాలని కోరుకుంటే నిబంధనలు అడ్డువస్తున్నాయి. స్పీకర్‌కు కేసీఆర్ లేఖ రాస్తే, మేం కూడా లేఖ రాసి చర్చ పెట్టిద్దాం. కేసీఆర్ చర్చకు అడ్డుపడకుండా సభ సజావుగా నడిపిస్తాం అన్నారు.

# టెక్నాలజీ దిశగా తెలంగాణ పోలీస్

**మొదటి పేజీ తరువాయి...**

యూనిఫామ్ ధరించటం అదృష్టంగా భావించి, ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యంగా పోలీస్ సిబ్బంది పని చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కోట్ల మంది జనాభాలో కేవలం 0.16 శాతం మందికే ఈ అవకాశం లభిస్తుందని చెప్పారు. ఆ గౌరవాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీసు అధికారి ప్రజల సేవకు అంకితం కావాలన్నారు. బేసిక్ పోలిసింగ్ పై దృష్టి పెట్టాలని, రాత్రి గస్తీని మరింత బలోపేతం చేసి ఆస్తి నేరాలను అరికట్టాలన్నారు.చట్టం అనేది సామాన్యులకు రక్షణ కవచంలా అండగా ఉండాలని, కానీ చట్టాన్ని చేతిలోకి తీసుకునే రౌడీలు, గూండాలకు మాత్రం కఠినమైన పోలీసింగ్ తప్పదనే విషయం గుర్తుంచుకోవాలన్నారు.అదేవిదంగా సివిల్, భూ వివాదాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జోక్యం చేసుకోవద్దని,స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఇసుక, మట్టి మాఫియా,రౌడీషీటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సీసీ టీ ఎన్ ఎస్ 3.0, హాక్ ఐ 3.0, టీజీ కాప్స్ 3.0 వంటి సాంకేతిక వేదికలను సమర్థంగా వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఇకపై ఎఫెక్టివ్ పోలీసింగ్, స్మార్ట్ పోలీసింగ్ సమాజ శ్రేయస్సు, ప్రజలకు భరోసా ఇచ్చే దిశగా తెలంగాణ పోలీస్ ముందుకు సాగుతోందని, ఇందుకు గాను ఆధునిక టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) , సీసీ కెమెరాలు, డేటా అనలిటిక్స్, సాక్ వ్యవస్థలతో, నేరాల నియంత్రణను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు.ప్రదానంగా తెలంగాణ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై కఠినంగా వ్యవహరిస్తామని డీజీపీ స్పష్టం చేశారు. ప్రస్తుతం మావోయిస్టుల కంటే గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా పెద్ద సవాల్‌గా మారిందని పేర్కొన్నారు. డ్రగ్స్ నియంత్రణలో ఇప్పటికే ఈగల్ పోలీసు బృందాలు గంజాయి సరఫరా, రవాణా మూలలను కట్టడికి క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయని చెప్పారు. "మాదకద్రవ్యాలపై యుద్ధం చేయాలి, భావితరాలను కాపాడాలని స్పష్టం చేశారు. అదేవిధంగా సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, సైబర్ క్రైమ్ ఇప్పుడు పోలీసు శాఖకు ఛాలెంజ్ గా మారిందని తెలిపారు. తెలంగాణలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పోలీసు యంత్రాంగం, "అరైవ్ అలైవ్, డిఫెన్సివ్ డ్రైవింగ్ అవగాహన కార్యక్రమాల ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని అన్నారు. రోడ్డు భద్రత కోసం ఈగల్ తరహాలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ బ్యూరో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఈగల్ ఫోర్స్ ఎస్పీ గిరిధర్, అడిషనల్ డీసీపీలు రామానుజం, కుమారస్వామి, విజయబాబు,ఏసీపీలు వసుంధర యాదవ్, రమణమూర్తి, తిరుపతి రెడ్డి, సారంగపాణి, మహేష్, శ్రీనివాసులు, సర్వర్, సత్యనారాయణ, సుశీల్ సింగ్, నర్సయ్య పాల్గొన్నారు.

## తన శాఖలో జోక్యం చేసుకోవడంపై
# కొండా సురేఖ అభ్యంతరం

**మొదటి పేజీ తరువాయి...**



చర్య ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో అనుచిత సంప్రదాయానికి నాంది అని, ఇది కేవలం పరిపాలనా లోపం మాత్రమే కాదని, ఒక శాఖ మంత్రి అధికారాలను బహిరంగంగా ప్రశ్నించే కుట్ర అని ఆమె లేఖలో మండిపడ్డారు. గతంలోనూ ఉమ్మడి వరంగల్‌జిల్లా నేతలను రెచ్చగొట్టి తనపై కడియం శ్రీహరి దుష్ప్రచారం చేశారని కొండా సురేఖ ఆరోపించారు. ఇపుడు కూడా ఉద్దేశపూర్వకంగానే తన్ను నిర్లక్ష్యం చేస్తూ ఆయన తీసుకుంటున్న ఇలాంటి చర్యల వల్ల దేవాదాయ శాఖ అధికార యంత్రాంగంలో తీవ్ర అయోమయం నెలకొందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రజాప్రతినిధిగా ఉంటూ ప్రభుత్వ నిబంధనలను, మంత్రి అధికారాలను అతిక్రమించిన కడియం శ్రీహరిపై పార్టీ క్రమశిక్షణా కమిటీ ద్వారా విచారణ జరిపించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కొండా సురేఖ తన లేఖలో కోరారు. మంత్రిగా తనకు సమాచారం ఇవ్వకుండా కడియం దేవాదాయ శాఖపరమైన సమీక్ష నిర్వహించారని, ఆయన సమీక్షించడం పరిపాలనా వ్యవస్థకు విరుద్ధమని పేర్కొన్నారు. శాఖ మంత్రిగా అన్ని అధికారాలు తనకే ఉంటాయాన్న సురేఖ, కడియం వ్యవహారంపై పార్టీ, ప్రభుత్వ స్థాయిలో విచారణ చేపట్టాలని కోరారు. బొగ్గులకుంటలోని దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయంలో సోమవారం కడియం శ్రీహరి సమీక్ష నిర్వహించారు. దేవాలయాలకు సమస్య ఉంటే మంత్రి, అధికారులకు వినతిపత్రం ఇవ్వాలి కానీ, సమీక్ష నిర్వహించడం ఏంటని ప్రశ్నించారు. ఈ అంశంపై కడియం శ్రీహరి నుంచి వివరణ కోరాలని సీఎం రేవంత్‌రెడ్డికి సురేఖ విజ్ఞప్తి చేశారు.

# దేశమంతా తెలంగాణ రోడ్లవైపు చూసేలా అభివృద్ధి

**హైదరాబాద్, జులై 7 (ప్రభాత ఉదయం)**



దేశమంతా తెలంగాణ రోడ్లవైపు చూసేలా అత్యుత్తమ ప్రమాణాలతో నిర్మించి, ప్రజలకు అంకితమిస్తున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రూ.13,006 కోట్లతో 34 ప్యాకేజీల్లో 6,092 కి.మీ పొడవున 441 హ్యామ్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. రూ.338 కోట్లతో ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, మేడ్చల్, ఎల్బీనగర్ నియోజకవర్గాల్లో 149 కి.మీ మేర 14 ఆధునిక హ్యామ్ (నావీ) ఫోర్ లేన్ రహదారుల నిర్మాణ పనులకు తొర్రూర్ లో మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీలు ఏవీఎన్ రెడ్డి, శంకర్ నాయక్, రాష్ట్ర రోడ్ డెవలప్ మెంట్ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు మునగనూర్ వద్ద మంత్రి కోమటి రెడ్డికి ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే మల్ రెడ్డి... తొర్రూర్ వరకు నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున రోడ్ షో నిర్వహించారు. శంకుస్థాపన అనంతరం, తొర్రూర్ లో జరిగిన సభలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ...దేశానికే ఆదర్శంగా నిలిచేలా రాష్ట్ర రహదారి వ్యవస్థ మారుస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా తుర్కయాంజాల్, తొర్రూర్, పెద్ద అంబర్‌పేట్, కుంట్లూరు, హయత్‌నగర్ తదితర ప్రాంతాలకు ఆధునిక సెంట్రల్ లైటింగ్‌తో కూడిన నాలుగు లేన్ల రహదారులు అందుబాటులోకి రానున్నాయని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ట్రాఫిక్ రద్దీ తగ్గి, ప్రమాదాలు తగ్గడంతో పాటు ప్రజలకు సురక్షితమైన, వేగవంతమైన ప్రయాణ సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. అదే సమయంలో పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరిగి ఈ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణలో మౌలిక వసతుల అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన రహదారులను నిర్మిస్తున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.13,006 కోట్లతో 34 ప్యాకేజీల్లో 6,092 కి.మీ పొడవున 441 హ్యామ్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టడం ద్వారా తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిచే రహదారి వ్యవస్థ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ రాజకీయాలకు అతీతంగా తెలంగాణ అభివృద్ధే మా ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి.... దేశం మొత్తం తెలంగాణ రోడ్ల అభివృద్ధి వైపు చూసేలా అత్యుత్తమ ప్రమాణాలతో రహదారులను నిర్మించి ప్రజలకు అంకితం చేస్తామన్నారు. గతంలో ఎంపీగా తన గెలుపు ఇబ్రహీంపట్నం ప్రజల మద్దతే కీలకమని, తనకు ఇక్కడి ప్రజలతో ఉన్న ప్రత్యేక అనుబంధమే ఈ స్థాయిలో రోడ్ల నిర్మాణానికి కారణమని చెప్పారు. మరోసారి అవకాశం కల్పిస్తే సంపూర్ణ అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు, మంత్రి వెంకన్న సహకారంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇబ్రహీంపట్నం రూపురేఖలు పూర్తిగా మార్చివేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన మాట మేరకే... నేడు అభివృద్ధిని చేసి చూపిస్తున్నట్లు తెలిపారు. గత భారాస ప్రభుత్వం ఫార్మా ఏర్పాటుతో ఇక్కడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ప్రయత్నం చేస్తే, తామొచ్చాక భవిష్యత్ కు బాటలు వేసేలా ఫ్యూచర్ సిటీ, అంతర్జాతీయ సమీకృత మార్కెట్, ఆరుట్ల మోడల్ స్కూల్ లాంటి వాటితో ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని ప్రపంచపటంలో నిలుపుతున్నామ్మారు.

**వెంకటేశ్వర స్వామి అభిషేకానందాలయం వద్ద ప్రత్యేక పూజలు....**

మంత్రి రాకకు ముందు మల్ రెడ్డి రంగారెడ్డి స్వగ్రామంలో రూపుదిద్దుకుంటున్న శ్రీ వేంకటేశ్వరస్వామి అభిషేకానందాలయాన్ని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, ఎమ్మెల్సీలు ఏవీఎన్ రెడ్డి, శంకర్ నాయక్, తదితర నేతలు సందర్శించారు. రాజగోపురం లోపల చిత్రకంఠ స్తంభాల స్థాపనలో వారు పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు కొత్త కూరుమ మంగమ్మ శివకుమార్, యువ నాయకులు అభిషేక్ రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ భాస్కర చారి, డివిజన్ అధ్యక్షులు కోశిక ఐలయ్య, తుర్కయంజాల్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి, భూపతిగల్ల మహిపాల్, వంగేటి గోపాల్ రెడ్డి, గుండ్లపల్లి హరిత ధనరాజ్, కొంతం వెంకట్ రెడ్డి, కాకుమాను సునీల్, మేతరి దర్శన్, నక్క శివలింగం, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...



## తెలంగాణ అభివృద్ధిలో మహిళలు,
# పిల్లలదే కీలక పాత్ర

**మొదటి పేజీ తరువాయి...**

చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరు మీదే ఇస్తున్నామని.. త్వరలోనే హైదరాబాద్ సిటీలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు కట్టి పేదలకు పంచుతామని సీఎం భరోసా ఇచ్చారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇకపోతే రాజకీయాలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. నాచారంలో రూ.40 కోట్లతో నిర్మించిన బాలామృతం తయారీ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. తయారీ వివరాలను అక్కడి ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ ద్వారా గంటకు 18 టన్నుల బాలామృతం తయారు చేయనున్నట్లు సిబ్బంది తెలిపారు. మరోవైపు త్వరలోనే లక్ష ఇందిరమ్మ ఇళ్లు కట్టి పేదలకు అందిస్తామని సీఎం చెప్పారు. 'ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో 4.5లక్షల ఇళ్లు కట్టాం. పట్టణాల్లో లక్ష ఇందిరమ్మ ఇళ్లు కట్టి పేదలకు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 2034లోగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు అల్పాహారం, నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. విద్యార్థుల కోసం ఏటా రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రాజకీయాలకతీతంగా ఉప్పల్ అభివృద్ధి బాధ్యత తీసుకుంటా అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలతో పాటు అధికారులు పాల్గొన్నారు.

# ప్రధానికి ఇండోనేసియా అత్యున్నత పురస్కారం

**మొదటి పేజీ తరువాయి...**

నేపథ్యంలో వాటిని అధిగమించడానికి భారత్ అనుసరించే పద్ధతులను తాము కూడా పాటిస్తామన్నారు. మోదీ చేపట్టే కార్యక్రమాలలో దేనిపైనా కాపీరైట్ లేక పోవడం సంతోషంగా ఉందంటూ చిరునవ్వులు చిందించారు. ప్రధాని మోదీ ఇండోనేసియాలో పర్యటిస్తున్న క్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కీలక ప్రకటన చేశారు. ఆ దేశంలో ఐఐఎం బెంగళూరు క్యాంపస్ ఏర్పాటుకు ప్రధాని మోదీ ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు.

# ఈసి నోటీసులపై ఢిల్లీ హైకోర్టులో కవిత పిటిషన్

## విచారణ చేపట్టడమంటే ఈసీ విధుల్లో జోక్యం చేసుకోవడమే

**న్యూఢిల్లీ, జులై 7 (ప్రభాత ఉదయం)**



పార్టీ పేరు మార్చుకోవాలంటూ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన నోటీసులపై కల్వకుంట్ల కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. పార్టీ ఖరారుపై కల్వకుంట్ల కవిత దిల్లీ హైకోర్టులో న్యాయ పోరాటానికి దిగారు. తెలంగాణ రక్షణ సమితి పేరు తన పార్టీకి కేటాయించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. తమ పార్టీ పేరును ఖరారు చేయడానికి ఎన్నికల సంఘం అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ జూన్ 23న లేఖ పంపిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. తమకు ప్రత్యామ్నాయమైన పార్టీ పేర్లు చెప్పాలి తప్ప, టీఆర్ఎస్ వచ్చే విధంగా ఎలాంటి పేరు ఉండొద్దని ఈసీ తెలిపిందని కోర్టు దృష్టికి తెచ్చారు. తెలంగాణ రక్షణ సేన పేరు టీఆర్ఎస్‌కు అర్థం వచ్చేలా ఉందని, ఈసీ నోటీసుకు సరైన రీతిలో సమాధానం చెప్పాలని దిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. అయితే ఈసీకి సమాధానాలు చెప్పాకే కోర్టుకు రావాలని కవితకు సూచించింది. పిటిషన్ విచారణకు చేపట్టడమంటే ఈసీ విధుల్లో జోక్యం చేసుకోవడమేనని న్యాయస్థానం అభిప్రాయపడింది.

# అమెరికాలో మరో తెలుగు విద్యార్థి మృతి

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అట్లూరి ప్రసన్న

**హైదరాబాద్, జులై 7 (ప్రభాత ఉదయం)**

ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లిన మరో తెలుగు విద్యార్థిని అనుకోని రీతిలో ప్రాణాలు కోల్పోయింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అట్లూరి ప్రసన్న.. న్యూయార్క్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. ఆమె తన స్నేహితులతో కలిసి కారులో సమీపంలోని గుడికి వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. సిగ్నల్ వద్ద ఆగి ఉన్న వీరి కారును మరో వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ప్రసన్నతో పాటు మరో అమ్మాయి ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలవ్వగా.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రసన్న స్వస్థలం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామం. ఇటీవలే పేస్ యూనివర్సిటీ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తిచేసింది. ఉద్యోగ ప్రయత్నాల్లో ఉండగా.. ఇలా రోడ్డు ప్రమాదంలో కన్నుమూయడంతో ఆమె కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

# ధరణి అక్రమాలపై సిట్

**మొదటి పేజీ తరువాయి...**

ఉపయోగించి లక్షల ఎకరాల భూ రికార్డులను మార్చినట్లు ఆరోపణలు రావడం మరింత సంచలనంగా మారింది. కొందరు సిస్టమ్‌లోని టైమ్ క్లాకన్ను మార్చి పాత తేదీలతో రిజిస్ట్రేషన్లు చేసినట్లు తెలుస్తోంది. కేరళకు చెందిన సైబర్ సెక్యూరిటీ ఆడిట్ సంస్థ నిర్వహించిన పరిశీలనలో ఈ అంశాలు బయటపడినట్లు సమాచారం. ఈ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకోవడం, భూ రికార్డుల భద్రతను మరింత బలోపేతం చేయడం, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. ధరణి పోర్టల్‌కు సంబంధించిన ఈ వ్యవహారం తెలంగాణ రాజకీయ, పరిపాలనా వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. ప్రభుత్వం చేపట్టబోయే విచారణలో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# తెలంగాణ కరాటే బూడోకాన్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ అధ్యక్షులుగా బి చంద్రశేఖర్ రెడ్డి

**బుద్వేల్ , జూలై 7 (ప్రభాత ఉదయం) :**

తెలంగాణ కరాటే బూడోకాన్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా బి చంద్రశేఖర్ రెడ్డి నియమితులైనారు. రాజేంద్రనగర్ లో జరిగిన అసోసియేషన్ సమావేశంలో రాష్ట్ర స్థాయి కమిటీ ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ చైర్మన్ గా హైకోర్టు అడ్వకేట్ గా పనిచేస్తున్న వి పట్టాభి, వైస్ చైర్మన్ గా ఎం రాజ్ గోపాల్‌అను నియమించారు. ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్(వరంగల్, నైని సదానందం (హన్మకొండ) , సయ్యద్ అబ్దుల్ ఖాధర్ హుస్సేనీ, మహ్మద్ సలీం జావీద్, ఎన్వి రెడ్డి, హరినాథ్, దినేశ్ (వరంగల్) లు నియమితులైనారు. ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ జహంగీర్, సంయుక్త కార్యదర్శులుగా మల్లేశ్, బి రవిందర్, ఆర్ దుర్గా ప్రసాద్, కోశాధికారి గా పూర్ణిమ రామమూర్తి లు నియమితులైనారు. కార్యవర్గ సభ్యులుగా జి యాదయ్య (నల్గొండ) , పాశం దేవయ్య (జనగాం) . శంకర్ (వరంగల్) , శ్రీనివాస్ శెట్టి (వనపర్తి) , బి ముఖేశ్ కుమార్ (హైదరాబాద్) , బి వీర్ కుమార్ (నిజామాబాద్) , ఖాధర్ (హైదరాబాద్) లు నియమితులైనారు.



బూడోకాన్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న సభ్యులు



సమావేశంలో పాల్గొన్న తెలంగాణ కరాటే బూడోకాన్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ సభ్యులు



# ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 7(ప్రభాత ఉదయం)**

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమం అమలుపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాలోని ఆర్డీవోలు, జోనల్ మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఏపీఎంలు, ఏపీఓలు, ఎంపీఓలు, సీడీపీఓలు, మెప్మా అధికారులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్, సూపర్వైజర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 92 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని, మిగిలిన ఫారాల పంపిణీని ఈరోజు సాయంత్రంలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు (దీూాలు) ప్రజల నుంచి నింపిన ఎన్యూమరేషన్ ఫారాలను సకాలంలో సేకరించి, వెంటనే సంబంధిత యాప్‌లో డిజిటలైజేషన్ ప్రక్రియను ప్రారంభించాలని సూచించారు. జిల్లాలోని ప్రతి అర్హత కలిగిన ఓటరు ముసాయిదా ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా, అనర్హులను ఓటరు జాబితా నుంచి తొలగించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి అవసరమైన మేర ప్రత్యామ్నాయ సిబ్బందిని గుర్తించాలని, ఫారాల నింపడం, పరిశీలించడం, డిజిటలైజేషన్ పనుల కోసం ఉపాధ్యాయులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులు, అదనపు సిబ్బంది, వాలంటీర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీసం రెండు హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు. ఎన్నికల నమోదు అధికారులు (జు=ాం) , సహాయ ఎన్నికల నమోదు అధికారులు (ూజు=ాం) ప్రతి పోలింగ్ కేంద్రంలో బలమైన బృందాలను ఏర్పాటు చేసి ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించాలని తెలిపారు. ఈరోజు నుంచే కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి, రేపటి నుంచి గ్రామాలు, మున్సిపల్ వార్డుల స్థాయిలో ూ×= ఫారం ఫిల్లింగ్ మేళాలు నిర్వహించాలని సూచించారు. ఫారాల నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని, బీఎల్ఓలు ఫారాలను సక్రమంగా స్వీకరించి ప్రత్యేకంగా నియమించిన సిబ్బందితో పరిశీలింపజేసి, అనంతరం సంబంధిత యాప్‌లో డిజిటలైజ్ చేసి భద్రపరచాలని ఆదేశించారు. ప్రతి దశకు సంబంధించిన మాన్యువల్ రికార్డులను కూడా తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ప్రతి రోజు కనీసం 20 శాతం పనులు పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని, రాబోయే ఐదు రోజుల్లో 100 శాతం లేదా కనీసం 90 శాతం ప్రక్రియ పూర్తి చేసే లక్ష్యంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. మండల స్థాయి సీనియర్ అధికారులు పోలింగ్ కేంద్రాలను వర్గీకరించి, అవసరాన్ని బట్టి పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (=ఛ్అశీఖ్రీఅఓ్ఛ్అశీఅ) ప్రక్రియను రేపటి నుంచి ప్రారంభించాలని ఆదేశించారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ మొత్తం ప్రక్రియను జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముసాయిదా ఓటరు జాబితా సిద్ధమైన అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, వారి అభిప్రాయాలను సేకరించి సంబంధిత నివేదికను జిల్లా యంత్రాంగానికి సమర్పించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలోని ప్రతి ఆర్డీవో, జోనల్ మున్సిపల్ కమిషనర్లతో విడివిడిగా మాట్లాడి, వారి కార్యాచరణ ప్రణాళికలను సమీక్షించారు. నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.



# కొనసాగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ

**బుద్వేల్, జూలై 7 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంలో మంగళవారం వరకు 99.34 శాతం ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. నియోజకవర్గంలో 6,35, 283 మంది ఓటర్లుండగా, ఇప్పటి వరకు 6,31, 062 మంది ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. 547 పోలింగ్ బూత్లున్న ఈ నియోజకవర్గంలో 547 మంది బూత్ లెవల్ ఆఫీసర్లతో పాటు వివిధ పార్టీల నుంచి నియమితులైన బూత్ లెవల్ ఏజెంట్లు ఈ ప్రక్రియ లో బాగస్వాములైనారు. 25వేల పై చిలుకు ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి తీసుకుని ఆన్ లైన్ లో అప్ లోడ్ చేశాం : సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అథారిటీ రాజేంద్రనగర్ నియో జకవర్గంలో 6,35,283 ఓటర్లకు గాను ఇప్పటి వరకు 99.34 శాతం ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశాం. వారి నుంచి తిరిగి 25వేలకు పై చిలుకు ఎన్యుమరేషన్ ఫారాలను తీసుకుని వాటిని ఆప్లోడ్ చేశాం. నియోజకవర్గంలో చురుకుగా పనిచేసిన ఏఈఆర్ఓలు, సూపర్వైజర్లు, బూత్ లెవల్ ఆఫీసర్లను అభినందిస్తున్నామన్నారు.



బుద్వేల్ లో ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్న బీ ఎల్ ఓ లు


రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి కి వినతి పత్రం అందచేస్తున్న బుద్వేల్ టీచర్స్ కాలనీ సభ్యులు

# ట్రాన్స్ ఫార్మర్‌ను ఆనుకుని జరుగుతున్న నిర్మాణాన్ని ఆపాలి

**బుద్వేల్, జూలై 7 (ప్రభాత ఉదయం)**

బుద్వేల్ టీచర్స్ కాలనీలో ట్రాన్స్ ఫార్మర్ కు ఎదురుగా రోడ్డును ఆక్రమించి ఇల్లు నిర్మాణం చేస్తున్నారని, దాని వల్ల ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉందని, ఆ నిర్మాణాన్ని ఆపాలని కోరుతు బుద్వేల్ టీచర్స్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు నందిగామ నర్సింహ్మా కోరారు. ఇదే విషయమై రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి ని కలసి ఫిర్యాదు చేశారు. ఇం టి నిర్మాణం జరుగుతున్న చోట 11కేవీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉ ందన్నారు. టీచర్స్ కాలనీకి వెళ్లే దారిలో జరుగుతున్న ఈ నిర్మాణాన్ని ఆపివేయాలన్నారు.



ఈవీఎం గోడౌన్ పరిశీలించిన కలెక్టర్ నారాయణరెడ్డి

# రాజేంద్రనగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 7(ప్రభాత ఉదయం)**

రంగారెడ్డి జిల్లా రాజేందర్ నగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి సందర్శించారు. మంగళవారం సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్ర స్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి. ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట రాజేందర్ నగర్ ఆర్డిఓ, తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జీ రాములు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



మహిళ పై దాడి చేసి దోచుకున్న నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

# మహిళను అడ్డగించి సెల్‌ఫోన్‌తో పాటు నగదును లాక్కెళ్లిన ముగ్గురు యువకుల అరెస్ట్


**బుద్వేల్, జూలై 7 (ప్రభాత ఉదయం)**

ఆప్కో కాలనీ లో పాన్షాప్ ను నిర్వహిస్తు గణేశ్ నగర్ లో నివాసం ఉండే ఒడిసా కు చెందిన పూజా సతీ (36) ను రాత్రి వేళలలో అడ్డగించి మొబైల్ ఫోన్, రూ. 4,500లను లాక్కెళ్లిన కేసులో ముగ్గురు నిందితులను మైలార్దేవుపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలను పోలీసులు వెల్లడించారు. గణేశ్ నగర్ లో నివాసం ఉండే ఒడిస్సా కు చెందిన పూజా సతీ ఆప్కో కాలనీ లో పాన్ షాప్ నిర్వహిస్తుంది. 2026 జూన్ 27వ తేదీన రాత్రి 10 గంటలకు షాప్ మూసి వేసి ఇంటికి నడుచుకుంటు వెళుతుండగా యాక్టీవా మోటారు సైకిల్పై వచ్చిన ముగ్గురు యువకులు ఆమె పై దాడి చేసి మొబైల్ ఫోన్ ను రూ.4,500లను లాక్కొని పారిపోయారు. పూజా సతీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మైలార్దేవుపల్లి పోలీసులు సీసీ పుటేజీ ఆధారంగా నిం దితులను గుర్తించారు. కిషన్బాగ్ హర్ష మహల్ కు చెందిన బ్లూడార్ట్ డ్రైవర్ మహ్మద్ గౌస్ (19) , మైలార్దేవుపల్లి బుద్వేల్ రైల్వే స్టేషన్ కు చెందిన ప్లాస్టరింగ్ లేబర్ వడ్ల చందు (19) , అదే ప్రాంతానికి చెందిన అపోలో ఫార్మసీ ఉద్యోగి అత్మరాజ్ వికాస్ (21) లను అరెస్ట్ చేశారు. వారి నుంచి 1200 నగదు ఒక నేవీ బ్లూ యాక్టీవా లను స్వాధీనం చేసుకున్నారు. చాంద్రాయణ గుట్ట ఏసీపీ ఎ సుధాకర్ పర్యవేక్షణ లో మైలార్దేవుపల్లి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, డీఐ మక్సూద్ అలీ లు నేరస్థులను పట్టుకోవడంలో చురుకుగా వ్యవహరించారన్నారు.

# కూలీ డబ్బులు ఇవ్వమన్నందుకు ఓ వ్యక్తిపై రౌడీ షీటర్ కత్తితో దాడి

**బుద్వేల్, జూలై 7 (ప్రభాత ఉదయం)**

పని చేసిన డబ్బులు ఇవ్వమని అడిగినందుకు సులేమాన్నగర్ కు చెందిన ఓ రౌడీ షీటరు మహ్మద్ పాషా అనే వ్యక్తిపై కత్తితో దాడి చేసి గాయపరిచాడు. ఈ సం ఘటన మంగళవారం రాత్రి అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సులేమాన్ నగర్ బస్తీలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈ విదంగా ఉ న్నాయి. సులేమాన్ నగర్ కు చెందిన మహ్మద్ పాషా అనే వ్యక్తి అదే ప్రాంతానికి చెందిన అప్పు అనే రౌడీషీటర్ వద్ద పనిచేశాడు. పనిచేసినందుకు డబ్బులు ఇవ్వమని అడిగితే మహ్మద్ పాషా పై దాడి చేసి గాయపరిచాడు. తీవ్ర గాయాలతో పడిపోయిన మహ్మద్ పాషా ను పోలీసులు ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు లో ఉంది.


రౌడీ షీటర్ అప్పు





శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధానం లో పెండ్యాల శ్రీధర్, అతని స్నేహితులు

# మూడు సంవత్సరాలుగా ప్రతి నెల 7వ తేదీన తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్న బుద్వేల్ వాసి పెండ్యాల శ్రీధర్

**బుద్వేల్, జూలై 7 (ప్రభాత ఉదయం)**

తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకుంటే అంతా మేలే జరుగుతుందని బుద్వేల్ కు చెందిన రజకసంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు పెండ్యాల శ్రీధర్ అన్నారు. మూడు సంవత్సరాలుగా ప్రతి నెల 7వ తేదీన తిరుపతి శ్రీ వెం కటేశ్వర స్వామి ని దర్శనం చేసుకుంటున్నానని తెలిపారు. ఏడవ నెల ఏడవ తేదీ కావడంతో బుద్వేల్ కు చెందిన స్నేహితులు జంగారెడ్డి, రాంచందర్ యాదవ్ లతో కలసి మంగళవారం స్వామీ వారిని దర్శిం చుకున్నానన్నారు.

# రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో టీఎంయూ నూతన కమిటీ

**రాజేంద్రనగర్, జూలై 7(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో టీఎంయూ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. టీఎంయూ స్టేట్ జనరల్ సెక్రెటరీ థామస్ రెడ్డి నేతృత్వంలో స్టేట్ జాయింట్ సెక్రెటరీ జిపిఆర్ రెడ్డి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎం.హెచ్ అలీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ టీఎంయూ డిపో కమిటీని డిపో మేనేజర్ కృష్ణారెడ్డికి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. డిపో ముందు జరిగిన భారీ సంఖ్యలో కార్మికులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. డిపో టీఎంయూ కమిటీ అధ్యక్షులుగా జాన్ మహమ్మద్, సెక్రటరీగా సిహెచ్ వి సుధాకర్ ,డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాజయ్య, కోశాధికారిగా వై బాలరాజు లను కార్మికులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిపోలోని కార్మిక సమస్యలకు తగిన పరిష్కారము వీలైనంత త్వరగా ప్రయత్నిస్తామన్నారు.


డిపో ముందు ఆందోళన చేస్తున్న ఆర్టీసీ కార్మికులు

# మాదిగ జాతి సంక్షేమం, సామాజిక ఉద్యమంలో ముందుండి పనిచేసిన ఎమ్మార్పీఎస్

**బుద్వేల్, జూలై 7 (ప్రభాత ఉదయం)**

మాదిగ జాతి సంక్షేమం, సమాజంలో అన్యాయానికి గురౌతున్న వర్గాల కు అండగా నిలచి ప్రజా పోరాటాలు చేస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నిరంతం తాడిత, పీడిత వర్గాల పక్షాన నిలబడుతుందని ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్బ్యూరో సభ్యులు వనం నర్సింహ్మ మాదిగ, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు క్యాసారం శంకర్ రావు మాదిగ లు అన్నారు. ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకుని రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ జెండా ను ఆవిష్కరించి డప్పు తో దర్వులు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీలుగా వర్గీకరించడానికి జరిగిన పోరాటంలో విజయం సాదించే వరకు మొక్కవోని దీక్షతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందక్రిష్ణ మాదిగ చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శనీయమన్నారు. మందక్రిష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వికలాంగులు, వితం తువులు, వృద్ధుల పెన్షన్లు పెంపుకోసం, గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారులకు ఉచితంగా గుండె ఆపరేషన్లు చేయాలని సాగిన పోరాటం విజయవంతమైందన్నారు. నేటికి ఎక్కడ అన్యాయమైన ఎమ్మార్పీఎస్ ముందుంటుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోతురాజు యాదయ్య మాదిగ, మద్దూరి రాజు, గడ్డం సామేల్, పలుగుచెరువు మహేశ్, మంగలారం శ్రీనివాస్, అనుమూల జాన్ పాల్ , ఎడ్లకాడి సూర్యం, జి భాస్కర్, గోపాల్, వీర్లపల్లి నవీన్ కుమార్, వీర్లపల్లి మహేశ్, లేవీరాజ్, అప్పారెడ్డిగూడెం మహేందర్, కోరని కుమార్, సికందర్, చంద్రశేఖర్, నాని, అనిల్, జనార్ధన్, కమల్, కార్తీక్, టిల్లు తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు


డప్పు వాయిస్తున్న నాయకులు

# ఆశ్రయమిస్తే... అంతమొందించింది!

**మియాపూర్ మ్యాన్ మిస్సింగ్ కేసు 'దారుణ హత్య'గా రూపాంతరం**

**రియల్టర్ పెంటయ్యను కడతేర్చిన రెండో భార్య సత్యవతి!**

**వివాహేతర సంబంధం, ఆస్తిపై మోజుతోనే ఘాతుకం.**

**ప్రియుడితో కలిసి మృతదేహం మహారాష్ట్ర సరిహద్దుల్లో పూడ్చివేత.**

**మిస్సింగ్ కేసును ఛేదించిన మియాపూర్ పోలీసులు... 'కాల్ డేటా'తో గుట్టురట్టు!**

**శేరిలింగంపల్లి :జూలై 7, (ప్రభాత ఉదయం)**

నమ్మి తాళి కట్టిన భర్తను.. ఆశ్రయమిచ్చి ఆదరించిన ఇల్లాల్ని కాలరాస్తూ, కామమోహంతో ఒక నిస్సహాయుడి ప్రాణాలను బలితీసుకుందో కిరాతకురాలు. వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడనే నెపంతో, భర్త సంపాదించిన లక్షలాది రూపాయల ఆస్తిపై కన్నేసి, ప్రియుడితో కలిసి భర్తను అత్యంత క్రూరంగా హత్య చేసిన దారుణ ఉదంతం మియాపూర్ పోలీసుల దర్యాప్తులో వెలుగుచూసింది. గతేడాది నవంబర్‌లో మిస్సింగ్ కేసుగా నమోదైన రియల్టర్ పెంటయ్య ఉదంతం, చివరకు మియాపూర్ పోలీసుల దేగకన్నుతో దారుణ హత్యగా తేలింది.


**ఆశ్రయం ఇస్తే... ప్రాణాలు తీసింది!**

స్థానికుల కథనం ప్రకారం... హఫీజ్‌పేట పరిధిలోని అంబేద్కర్ నగర్ నివాసముండే పెంటయ్య రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నాడు. మొదటి భార్యతో మనస్పర్థలు రావడంతో ఆమె దూరంగా ఉంటోంది. ఈ క్రమంలో పని మనిషిగా చేరిన సత్యవతి అనే మహిళకు పెంటయ్య ఆశ్రయం కల్పించాడు. ఆ తర్వాత ఆమెను రెండో వివాహం చేసుకున్నాడు. అయితే, పెంటయ్య కల్పించిన లగ్జరీ జీవితాన్ని అనుభవిస్తూనే, సత్యవతి మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. తన అక్రమ సంబంధానికి భర్త అడ్డు వస్తున్నాడని, పైగా అతను చనిపోతే సంపాదించిన ఆస్తి మొత్తం తనకే దక్కుతుందనే దురాశతో భర్తను వదిలించుకోవాలని స్కెచ్ వేసింది.


నేరగాళ్లను పట్టించిన 'కాల్ డేటా రికార్డ్స్' ( సి డి ఆర్) గతేడాది నవంబర్ నెలలో తన భర్త పెంటయ్య కనిపించడం లేదంటూ సత్యవతి స్వయంగా మియాపూర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు మొదట దీనిని 'మ్యాన్ మిస్సింగ్' కేసుగా నమోదు చేశారు. అయితే నెలలు గడుస్తున్నా ఆచూకీ లభించకపోవడంతో, కేసు క్లోజ్ చేసేందుకు సిద్ధమైన పోలీసులు సత్యవతి కదలికలపై నిఘా పెట్టారు. ఆమె ఫోన్ యొక్క కాల్ డేటా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించగా ఒకే నెంబర్‌తో గంటల తరబడి మాట్లాడినట్లు ఆధారాలు లభించాయి. అనుమానంతో పోలీసులు ఆమెను తమదైన శైలిలో విచారించడంతో అసలు నిజం ఒప్పుకుంది.

**మహారాష్ట్ర సరిహద్దుల్లో శవమై...**

తన ప్రియుడి సహాయంతో పెంటయ్యను అత్యంత క్రూరంగా హత్య చేసినట్లు సత్యవతి విచారణలో అంగీకరించింది. ఎవరికీ దొరకకుండా ఉండేందుకు మృతదేహాన్ని వాహనంలో తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతానికి తరలించి, అక్కడ గుట్టుచప్పుడు కాకుండా పూడ్చిపెట్టినట్లు తెలిపింది. దీంతో పరిసర ప్రాంతాల సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలను



పోలీసులకు ఉన్న పెంటయ్య రెండో భార్య సత్యవతి ఫోటో..



పుత్రుడు పెంటయ్య ఫైల్ ఫోటో..

సేకరించిన మియాపూర్ పోలీసులు వెంటనే మహారాష్ట్రకు తరలివెళ్లారు. అక్కడ స్థానిక పోలీసుల సహాయంతో పూడ్చిపెట్టిన పెంటయ్య మృతదేహాన్ని వెలికితీసి, ఘటనా స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించారు.

**పోలీసుల లోతైన విచారణ**

నమ్మిన వాడినే నట్టేట ముంచి, అత్యంత పాశవికంగా హతమార్చిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ దారుణ హత్యలో సత్యవతి, ఆమె ప్రియుడితో పాటు ఇంకా ఎవరైనా సహకరించారా? అసలు హత్యను ఏ విధంగా అమలు చేశారు? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని ఓ పోలీసు అధికారి తెలిపారు.



## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన గద్వాల డీఎస్పీ మొగులయ్య

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 7 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గద్వాల జిల్లా పర్యటన సందర్భంగా శరవేగంగా జరుగుతున్న సభ ఏర్పాట్లను మంగళవారం గద్వాల డీఎస్పీ మొగులయ్య క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ధరూర్ మండల పరిధిలోని ర్యాలంపాడు నూతన ఆర్ అండ్ ఆర్ సెంటర్‌లో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డీఎస్పీ మొగులయ్య, ధరూర్ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి తో కలిసి సభ ప్రాంగణం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ స్థలాలను మరియు భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. మంత్రి పర్యటనకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఈ సందర్భంగా డీఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకట్రామ్ రెడ్డి, సత్య రెడ్డి, మాజీ ఎంపీటీసీ భీమ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం పురుషోత్తం రెడ్డి, పలువురు మాజీ సర్పంచ్‌లు, పోలీస్ సిబ్బంది, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడు రిమాండ్

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 7 (ప్రభాత ఉదయం)**

ఈనెల 2వ తేదిన గురువారం కేటిదొడ్డి మండలం మల్లాపురం తండాలో రాజు నాయక్(45) పై పాండు నాయక్ దాడి చేయడంతో రాజు నాయక్ మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేటిదొడ్డి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రాజ నాయక్ హత్య కేసులో నిందితుడు పాండు నాయక్ ను మంగళవారం కేటిదొడ్డి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ పి.శ్రీనివాసులు తెలిపారు. నిందితుడు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరూ సమానమేనని ఎస్ఐ తెలిపారు.



## సకాలంలో పాఠ్యపుస్తకాల పంపిణీ పూర్తి చేయాలి: నోడల్ ఆఫీసర్ కర్రెప్ప

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 7(ప్రభాత ఉదయం) :**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ సకాలంలో పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి, విద్యాబోధనకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని పాఠ్యపుస్తకాల నోడల్ ఆఫీసర్ కర్రెప్ప అధికారులను, ప్రధానోపాధ్యాయులను కోరారు.మంగళవారం గద్వాల మండలం లత్తిపురంలో గల జిల్లా పాఠ్యపుస్తకాల గోడౌన్ నుంచి ఎర్రవల్లి, అలంపూర్, మానోపాడు మండలాలకు. విద్యార్థుల అభ్యాసాన్ని పటిష్టంచేసి సామర్థ్యాల పెరుగుదలకు దోహదం చేయడానికి , విద్యార్థుల చేతిరాత నైపుణ్యాన్ని మెరిగుపరచి నిర్దిష్ట లక్ష్యాలను సాధించడంలో సహాయపడటానికి రూపొందించబడిన వర్క్‌బుక్‌ల పంపిణీ చేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన వర్క్‌బుక్‌లు త్వరలో అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ కర్రెప్ప, పాఠ్య పుస్తకాల ఇంచార్జీలు అమ్రేష్ బాబు, వెంకటేశ్, కో ఆర్డినేటర్ ప్రసాద్, మండలాల విద్యాధికారులు పాల్గొన్నారు.

## అశ్వంత్ కుమార్ జన్మదినాన్ని సేవా దినంగా మార్చిన బీఆర్ఎస్‌వీ నాయకత్వం

**ప్రభుత్వ పాఠశాలకు వంట సామాగ్రి, విద్యార్థులకు ప్లేట్లు--గ్లాసుల పంపిణీ**

**చిన్నారుల చిరునవ్వే నా పుట్టినరోజు కానుక' -- అశ్వంత్ కుమార్**

**కూకట్ పల్లి, జూలై 7( ప్రభాత ఉదయం)**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వెంకటేశ్వర నగర్ డివిజన్‌లో సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల ద్వారా పుట్టినరోజును అర్థవంతంగా జరుపుకోవాలనే సంకల్పంతో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు, పాఠశాలకు అవసరమైన వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గ సమన్వయకర్త రెడ్డి సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు ముఖ్య అతిథులుగా హాజరై సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా పాఠశాలకు అవసరమైన వంట సామాగ్రిని, విద్యార్థుల కోసం తినే ప్లేట్లు, గ్లాసులను అశ్వంత్ కుమార్ స్వయంగా అందజేసి చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు



ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అశ్వంత్ కుమార్ మాట్లాడుతూ, "బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్ఫూర్తితో, 'గిఫ్ట్ ఎ స్మైల్' సేవా కార్యక్రమం ద్వారా ప్రేరణ పొంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని,చిన్నారుల ముఖాల్లో చిరునవ్వు చూడడమే నాకు లభించిన గొప్ప పుట్టినరోజు కానుక. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కూడా అందుబాటులో ఉండాలి. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తాం" అని తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గ సమన్వయకర్త సతీష్ అరోరా మాట్లాడుతూ, యువ నాయకులు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి విద్యార్థుల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అశ్వంత్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజ సేవ పట్ల ఆయన చూపుతున్న నిబద్ధత ఇతర యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాచర్ల భద్రయ్య, సత్యనారాయణ, లక్ష్మీనరసయ్య, సోమేష్, సాయి, రమేష్, రమణ, నరేందర్, ప్రసాద్, మారుతి, ప్రసాద్, రాకేష్, రాజు, అనిల్, దీపు, పార్టీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జన్మదినాన్ని వేడుకలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమంగా నిర్వహించిన అశ్వంత్ కుమార్ కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంది.



## ధరూర్ మండల పాఠశాలల్లో డీఈఓ తనిఖీలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 7(ప్రభాత ఉదయం)**

ధరూర్ మండలంలోని ఎములోనిపల్లి, చిన్నచింతరేవుల, నర్సందొడ్డి ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి విజయలక్ష్మి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాల పంపిణీపై ఆరా తీసిన ఆమె, తరగతి గదుల్లో విద్యార్థుల పఠన, రచన, గణిత సామర్థ్యాలను స్వయంగా పరీక్షించారు. బేస్‌లైన్ టెస్ట్ ఆధారంగా విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పెంచేలా నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన నాణ్యత, మెనూ అమలును పరిశీలించి, విద్యార్థులకు సమయానికి పోషకాహారం అందించాలని హెచ్‌ఎంలను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని డీఈఓ స్పష్టం చేశారు. ఆమె వెంటా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఆగని మట్టి తరలింపు.. పిర్యాదు చేసినా లేదు పట్టింపు...

**అధికారుల పర్యవేక్షణ లోపం .. అక్రమార్కులకు అదే వరం**

**పటాన్ చెరు, జూలై 7 (ప్రభాత ఉదయం)**



ప్రభుత్వ భూములు, చెరువుల నుంచి యధేచ్చగా వందలాది ట్రిప్పులు మట్టి తరలిపోతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. జిన్నారం మండల కేంద్రంగా అక్రమ మట్టి వ్యాపారం జోరుగా సాగుతోంది. ప్రభుత్వ భూములు, చెరువులను లక్ష్యంగా చేసుకుని అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. పగలు రాత్రి అనే తేడా లేకుండా ఇష్టారాజ్యంగా వివిధ వాహనాల్లో మట్టి తరలింపు కొనసాగిస్తున్నారు. ఇలా తరలిస్తున్న మట్టి పలు పరిశ్రమల్లో,ఇటుక బట్టీలకు రాత్రి పూట అనే తేడాలేకుండా చేరవేస్తున్నారు. జరిమానా వేసినా లెక్క చేయకుండా జిన్నారం మండల పరిధిలోని గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబర్ 79 లోని సీలింగ్ భూముల్లో నుండి మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్లను ఐడిఏ బొల్లారం పోలీసులు పెట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ సంగతి మరువక ముందే మరలా అదే ప్రదేశాన్ని తవ్వి మూడు రోజుల క్రితం ట్రాక్టర్ లో ద్వారా మరలా మట్టి తరలించుపోయారు. ఆదివారం శెలవు దినం కావడంతో అధికారులు అందుబాటులో ఉండరనే విషయాన్ని ఆసరాగా చేసుకొని మట్టి తరలింపు చేపట్టారు. ఈ విషయం గురించి రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విశేషం. మండల పరిధిలోని వావిలాల గ్రామం మీదుగా మట్టి తరలిస్తున్న టిప్పర్లను ఆపి అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదని స్థానికులు చెబుతున్నారు. పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ అధికారి రాత్రి వేళల్లో మట్టి తరలించడానికి మైనింగ్ శాఖ అనుమతులు ఉన్నాయని చెప్పడం కొసమెరుపు. దీనిని బట్టి చూస్తే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మొత్తానికి అధికారులు, అక్రమార్కులు ఒక్కటై పని చేయడం వల్లనే ఈ అక్రమ మట్టి వ్యాపారం జోరుగా సాగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా అధికారులకు పిర్యాదు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్థానికులు కొందరు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు.

## ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం సహ చట్టం

**సమాచారాన్ని అడగడం పౌరుల హక్కు.అదనపు కలెక్టర్ మధు మోహన్.**

**గద్వాల జిల్లా ప్రతినిధి,జూలై7(ప్రభాత ఉదయం)**



సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం వంటిదని, సమాచారాన్ని అడగడం పౌరుల హక్కు అని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మధుమోహన్ అన్నారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సహచట్టం జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకోసారి ఆయా శాఖల వారీగా వచ్చిన సహ చట్టం దరఖాస్తులు, వాటి పరిష్కారం, ఏ స్థాయిలో ఎన్ని పెండింగ్ లో ఉన్నాయనే తదితర అంశాల గురించి రాష్ట్ర సహ చట్టం కమిషన్ కు నివేదిక పంపించాల్సి ఉంటుందన్నారు. ఆయా శాఖల అధికారులు నిబంధనలను అనుసరించి పౌరులు అడిగే సమాచారాన్ని ఇవ్వవచ్చని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేసే కొంతమంది పౌరులు వివిధ శాఖల సమాచారాన్ని అడుగుతుంటారని, సంబంధిత అధికారులు పౌరుల హక్కులకు భంగం కలగకుండా నిర్దేశిత గడువులోగా సమాచారాన్ని ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. పౌరులకు మన బాధ్యతగా చేస్తున్న సేవలపై ప్రతి ఒక్క అధికారి ఆత్మవలోకనం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం సమాచార హక్కు చట్టంలోని వివిధ సెక్షన్ల గురించి క్లుప్తంగా వివరించారు. అలాగే వివిధ శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కారం, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ మాట్లాడారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, ఆర్టిఐ సెక్షన్ పర్యవేక్షకులు సరితా రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జోగులాంబ గద్వాల జిల్లాలో భీభత్సం సృష్టించిన ఈదురుగాలులు

**వాన దంచి కొడుతుందేమోనని ఆశపడ్డ జనం**

**తీరా చూస్తే మెరుపు తీగలా వచ్చి వెళ్లిన వాన జల్లులు**

**ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో మారని కరవు ఛాయలు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 7( ప్రభాత ఉదయం)**

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. రాగల కొన్ని గంటల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వానలు పడతాయని భారత వాతావరణ శాఖ (×వీణ) ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలో మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారింది.మధ్యాహ్నం వరకు సాధారణంగా, ఎండ తీవ్రతతో ఉన్న వాతావరణం.. సాయంత్రానికి పూర్తిగా మారిపోయింది. దట్టమైన మేఘాలు కమ్ముకుని, కొన్ని నిమిషాల పాటు ఈదురుగాలులు విధ్వంసాని సృష్టించింది. ఆశపడ్డారు.. అంతలోనే ముఖం చాటేసింది!సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆకాశం మేఘావృతం కావడంతో, ఈ సారి గద్వాల జిల్లాలో వాన గట్టిగానే దంచి కొడుతుందేమోనని జిల్లా ప్రజలు, ముఖ్యంగా రైతాంగం ఎంతో ఆశపడ్డారు. తీరా చూస్తే ఆ ఆశలన్నీ అడియాశలయ్యాయి. కుండపోత కురుస్తుందనుకున్న వర్షం.. కాసేపట్లోనే మెరుపు తీగలా ఇలా వచ్చి అలా మాయమైంది. కేవలం కొన్ని నిమిషాల పాటు మాత్రమే కురిసి ముఖం చాటేయడంతో జనం తీవ్ర నిరాశకు లోనయ్యారు.

**కంటతడి పెట్టిస్తున్న 'ఎల్‌నినో'**

ప్రస్తుతం నెలకొన్న 'ఎల్‌నినో' ప్రభావం జోగులాంబ గద్వాల జిల్లాను తీవ్రంగా వేధిస్తోంది. సకాలంలో రుతుపవనాలు వచ్చిన, వాయవ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం ఏర్పడిన, జిల్లాలో ఈ సీజన్ లో ఇప్పటి వరకు వర్షపాతం నమోదు కాకపోవడంతో జిల్లా వ్యాప్తంగా కరవు పరిస్థితులు కంటతడి పెట్టిస్తున్నాయి. వాయుగుండం ప్రభావంతోనైనా భారీ వర్షాలు పడి భూగర్భ జలాలు పెరుగుతాయని ఆశించిన జనానికి, మంగళవారం కురిసిన అల్పకాలిక వర్షం కేవలం తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే మిగిల్చింది. పూర్తిస్థాయిలో వర్షాలు కురిసి, జిల్లాను కరవు బారి నుంచి కాపాడాలని ప్రజలు వరుణ దేవుణ్ణి వేడుకుంటున్నారు.

## టియుడబ్ల్యూజే యూనియన్ పోస్టర్ ఆవిష్కరణ


**పటాన్ చెరు, జూలై 7 (ప్రభాత ఉదయం) :**



తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా మహాసభ ఈనెల 9వ తేదీన సంగారెడ్డి లోని టీఎన్జీవో భవన్ లో జరిగే మహాసభను విజయవంతం చేయాలని ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు, రుమాండ్ల అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. పటాన్‌చెరు లోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం కు సంబంధించిన పోస్టర్లను స్థానిక జర్నలిస్టుల సమక్షంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రుమాండ్ల అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పర్చ శ్రీనాథ్ మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంగారెడ్డిలో జరిగే జిల్లా స్థాయి సమావేశాల్లో జిల్లా కమిటీలు నియమించనున్నారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు. జర్నలిస్టులకు న్యాయం జరిగే తీర్మానాలు చేయబోతున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా అందరూ కలిసి పోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ మొదటిసారి సంగారెడ్డి జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా ఘన స్వాగతం పలకబోతున్నామని తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో ఆయా సంస్థల్లో పని చేస్తున్న పాత్రికేయులు పాల్గొని జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నర్రా రామారావు, సయ్యద్ సులేమాన్, కాశీపతి, పత్తి నరసింహ, ఏబీఎన్ యాదగిరి,బసవేశ్వర్,బాలు, శ్రీనివాసరెడ్డి, బీసీఎన్ శ్రీనివాస్, మాజీద్ అలీ, మడపటి శేఖర్, వివేక్, కోటేష్, శివాజీ, ప్రభాకర్ యాదవ్, సిద్దు, రాము, సంజీవ, రాజు, సలీం, విజయ్ కుమార్, బండి పురుషోత్తం, శంకర్, రాము,దశరత్, సంతోష్, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఏం సాధించారు?







**గద్వాల భీంనగర్ లో గెలికింద్రు.. వదిలేసింద్రు**

**సుందరంగా తీర్చిదిద్దుతాం అన్నారు... గుండు సున్నా పెట్టారు**

**తొవ్వింద్రు వదిలేసింద్రు**

**వానకాలం వస్తే... కుంటలు తలపించె అవకాశం**

**ఇప్పటికే షాపుల ముందు తవ్విన మట్టి కుప్పలు అలాగే ఉన్నాయి**

**మట్టి , రాళ్ల కుప్పలను తొలగించని మున్సిపల్ అధికారులు**

**పట్టించుకోని మున్సిపల్ అధికారులు, షాప్ ఓనర్లు**

**ఇబ్బందులు పడుతున్న షాపుల నిర్వాహకులు**

**రోడ్లపైనే వాహనాలు... యాధావిధిగా ట్రాఫిక్ కష్టాలు**

**గద్వాల భీంనగర్‌లో అభివృద్ధి పేరిట అస్తవ్యస్తం**

**మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం!**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 7(ప్రభాత ఉదయం)**

"గద్వాల పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం.. అధునాతన వసతులు కల్పిస్తాం" అంటూ అట్టహాసంగా పనులు ప్రారంభించిన అధికారులు, తీరా చూస్తే సగం పనులకే మంగళం పాడారు. గద్వాల పట్టణంలోని భీంనగర్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయి, ఎంక్రోచ్ నిర్మాణా తొలగింపు పేరిట అక్రమణలను తొలగించారు. రోడ్లను తవ్వి విశాలంగా చేశారు. పట్టణ ప్రజలు అంతా హర్షించారు. భీంనగర్ లో మాదిరిగానే పట్టణం మొత్తం విశాలంగా మారుస్తారేమో అని పట్టణ ప్రజలు ఆశించారు. తీరా రోడ్లపై అక్రమణలు తొవ్వి అలాగే వదిలేయడంపై స్థానిక వ్యాపారస్తులు, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

అభివృద్ధి ముసుగులో రోడ్లను గెలికి, అసంపూర్తిగా వదిలేయడం వల్ల "ఏం సాధించారు?" అంటూ గద్వాల మున్సిపల్ యంత్రాంగాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నారు.

**నిలిచిన పనులు.. కుప్పలుగా మట్టి, రాళ్లు!**

ఎంక్రోచ్ మెంట్ నిర్మాణ పనులు ప్రారంభించి రోజులు గడుస్తున్నా.. షాపుల ముందు తవ్విన మట్టి, రాళ్ల కుప్పలను తొలగించడంలో మున్సిపల్ అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. షాపుల ముందే పెద్ద ఎత్తున మట్టి కుప్పలు పేరుకుపోవడంతో కస్టమర్లు రావడానికి జంకుతున్నారు. దీంతో వ్యాపారాలు సాగక, షాపుల నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు మున్సిపల్ అధికారులు గానీ, ఇటు కొందరు షాప్ యజమానులు గానీ ఈ సమస్యపై కనీసం స్పందించకపోవడం గమనార్హం.

**వర్షం వస్తే కుంటలే.. తప్పని ట్రాఫిక్ కష్టాలు!**

ప్రస్తుతం వానకాలం ప్రారంభం కావడంతో, తొవ్వి వదిలేసిన గుంతలన్నీ నీటితో నిండి కుంటలను తలపించే ప్రమాదం పొంచి ఉంది. రోడ్డు సరిగ్గా లేకపోవడంతో వాహనాలన్నీ రోడ్లపైనే నిలపాల్సి వస్తోంది. ఫలితంగా భీంనగర్ ఏరియాలో యాధావిధిగా ట్రాఫిక్ కష్టాలు కొనసాగుతున్నాయి. నిత్యం వాహనదారులు, పాదచారులు నరకయాతన అనుభవిస్తున్నారు.

**తక్షణమే స్పందించాలి**

వానకాలం పూర్తిగా ముంచుకొచ్చేలోపే మున్సిపల్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వెంటనే రోడ్డుపై ఉన్న మట్టి, రాళ్ల కుప్పలను తొలగించి, రోడ్డు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు



## శ్రీరామ్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 7(ప్రభాత ఉదయం)**

శ్రీరామ్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన ఇన్సూరెన్స్ క్లెయిమ్ చెక్కులను మంగళవారం గద్వాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. గద్వాల పట్టణానికి చెందిన డేవిడ్ రాజ్ (పాలసీ మొత్తం రూ. 1 లక్ష) ప్రమాదవశాత్తు మరణించడంతో, ఆయన కుటుంబానికి రూ. 35 లక్షల క్లెయిమ్ మంజూరైంది. ఇందులో భాగంగా మొదటి విడతగా రూ. 9 లక్షల చెక్కును ఆయన కుమారుడు వినోద్ కుమార్‌కు ఎమ్మెల్యే అందించారు. అలాగే మల్దకల్ మండలం కుర్తి రావులచెరువుకు చెందిన మునెమ్మ (పాలసీ మొత్తం రూ. 20 వేలు) మృతి చెందడంతో, ఆమె నామిని కవితకు రూ. 3.50 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆపద కాలంలో పేద కుటుంబాలు రోడ్డున పడకుండా శ్రీరామ్ ఇన్సూరెన్స్ ఆర్థిక భరోసానిస్తూ కొండంత అండగా నిలుస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, నాయకులు ఇస్మాయిల్, శ్రీరామ్ చిట్‌ఫండ్స్ మేనేజర్ రాము, డీఎం సతీష్, ఏజెంట్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 26 వేల కనీస వేతనం ఇవ్వాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 7(ప్రభాత ఉదయం)**

గద్వాల జిల్లాప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్, పేషెంట్‌కేర్, సెక్యూరిటీ కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, ప్రతి నెల 1వ తేదీనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి జి. రంగన్న మాట్లాడుతూ. గత 4 సంవత్సరాలుగా జీవో 60 ప్రకారం రావాల్సిన రూ. 13,500 కాకుండా, కేవలం రూ. 11,000 మాత్రమే ఇస్తూ అధికారులు, కాంట్రాక్టర్లు కార్మికులను నష్టపరుస్తున్నారని మండిపడ్డారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలి అని, పీఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా జమ చేయాలి అని, చట్టప్రకారం బోనస్, పండుగ సెలవులు అమలు చేయాలి అని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ మరియు ప్రతి నెల జీతం చిట్టీలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటరామిరెడ్డి, పరశురామ్, ప్రవీణ్ కుమార్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

## రహదారులకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత: రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**రూ.338 కోట్లతో ఇబ్రహీంపట్నం, మేడ్చల్, మహేశ్వరం నియోజకవర్గాల్లో నాలుగు లేన్ల ఆధునిక రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,జూలై 7(ప్రభాత ఉదయం)**

రూ.338 కోట్ల వ్యయంతో ఇబ్రహీంపట్నం, మేడ్చల్, మహేశ్వరం నియోజకవర్గాల్లో హైబ్రిడ్ అన్యుటీ మోడల్ విధానంలో చేపట్టనున్న ఆధునిక నాలుగు లేన్ల రహదారుల నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం ప్రజలు, కార్యకర్తలు, నాయకులు తనపై ఉంచిన విశ్వాసం వల్లే రాష్ట్రంలో కీలకమైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా సేవ చేసే అవకాశం లభించిందన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తన బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇప్పటికే రూ. 85 కోట్ల విలువైన రహదారి పనులు పూర్తి చేశామని, మరో రూ. 275 కోట్లతో పలు రహదారి అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అదనంగా రూ. 100 కోట్ల విలువైన కొత్త రహదారి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. పార్టీలు వేర్వేరు అయినప్పటికీ అభివృద్ధి విషయంలో అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, జాతీయ రహదారుల విస్తరణ, వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తూ తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి స్పష్టం చేశారు. పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రూ. 338 కోట్లతో 140కు పైగా రహదారి పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాలు, బస్తీల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని, ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌గా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. లక్ష్మీరెడ్డిపాలెం వద్ద ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి రూ. 338 కోట్ల విలువైన రహదారి పనులు మంజూరు కావడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఇందులో సుమారు రూ. 275 కోట్ల పనులు నేరుగా ఇబ్రహీంపట్నం పరిధిలో చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో 200 పడకల ఆసుపత్రి, ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ, రహదారుల విస్తరణ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. అలాగే రూ. 2,300 కోట్లతో సమీకృత మార్కెట్ ఏర్పాటు ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు, భవనాల శాఖ ద్వారా భారీ స్థాయిలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రధాన రహదారులను నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడం ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ఉపాధి, పెట్టుబడులు, ప్రాంతీయ అభివృద్ధికి ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రారెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ నీటి అవసరాలకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేయాలి

**కాంటింజెన్సీ ప్రణాళికలు, ట్యాంకర్ నిర్వహణ, రెవెన్యూ పెంపుపై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సమగ్ర సమీక్ష**

**హైదరాబాద్, జూలై 7(ప్రభాత ఉదయం)**

జలమండలి పరిధి ఊ్యర్ వరకు విస్తరిస్తున్న నేపథ్యంలో.. భవిష్యత్ తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే శాస్త్రీయ, సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని హైదరాబాద్ జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళ వారం ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయంలో జేఎండీ మయాంక్ మిట్టల్, మూడు రీజియన్ల ఈడీలు, డైరెక్టర్లు, ట్రాన్స్‌మిషన్, ఓ అండ్‌ఎమ్, రెవెన్యూ విభాగాల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. రాబోయే ఒకటి నుంచి రెండు సంవత్సరాల్లో ఉస్మాన్ సాగర్ నుంచి షేక్ పేట్ పాటు గోదావరి జలాల ద్వారా అదనపు నీటి లభ్యత పెరగనున్న నేపథ్యంలో, ఆ నీటిని సమర్థవంతంగా పంపిణీ చేసేందుకు రిజర్వాయర్లు, పైప్‌లైన్లు, పంపింగ్ వ్యవస్థలు, వాల్వులు, జంక్షన్లు, ఇతర మౌలిక వసతులపై ఇప్పటి నుంచే స్పష్టమైన కార్యాచరణ సిద్ధం చేయాలని ఎండీ సూచించారు. గత వేసవిలో అనూహ్యంగా నీటి సమస్యలు ఎదురైన ప్రాంతాలను గుర్తించి, వచ్చే వేసవికి ముందే ప్రత్యేక కాంటింజెన్సీ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వారం నుంచి పదిహేను రోజుల్లో ప్రణాళికను ఖరారు చేసి, అక్టోబర్ నాటికి అవసరమైన పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలో కొత్తగా నీటి సమస్యలు ఎదురైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎండీ సూచించారు. పెద్ద సామర్థ్యం గల ట్యాంకర్ల కోసం ప్రత్యేక ఫిల్లింగ్ పాయింట్లు ఏర్పాటు చేసి, వేగంగా నీరు నింపే వ్యవస్థను అభివృద్ధి చేయాలని చెప్పారు.

**నీటి పంపిణీలో శాస్త్రీయ విధానం.. రెవెన్యూ పెంపుపై ప్రత్యేక దృష్టి:**

ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సింగూరు జలాశయంలో ప్రస్తుతం సుమారు 50 రోజులపాటు మాత్రమే సరిపోయే నీటి లభ్యత ఉన్న నేపథ్యంలో, వర్షాలు సకాలంలో కురవని పరిస్థితి ఏర్పడితే హైదరాబాద్ నగరానికి తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ కాంటింజెన్సీ కార్యాచరణ ప్రణాళికను వెంటనే సిద్ధం చేసి అమలు చేయాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భవిష్యత్ తాగునీటి అవసరాలను దృష్ట్యా నీటి పంపిణీ వ్యవస్థను పూర్తిగా శాస్త్రీయ విధానంలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సింగూరు, మంజీరా జలాశయాల్లో నీటి లభ్యతను బట్టి వివిధ పరిస్థితులకు అనుగుణంగా కాంటింజెన్సీ ప్రణాళికలు సిద్ధం చేయాలని, అవసరమైతే ప్రత్యామ్నాయ రోజు లేదా దశలవారీ నీటి సరఫరా విధానాలపై ముందస్తు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. కాంటింజెన్సీ ప్రణాళికలను కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా, ఏ ప్రాంతానికి ఎక్కడి నుంచి నీటిని మళ్లించాలి, దానికి అవసరమైన పైప్‌లైన్లు, వాల్వులు, జంక్షన్లు, రిజర్వాయర్లు వంటి మౌలిక వసతులపై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అంచనాలు సిద్ధం చేయడం, టెండర్లు పిలవడం, పనులు ప్రారంభించడం వంటి ప్రక్రియలను రానున్న 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే కృష్ణా, గోదావరి, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ వంటి ప్రత్యామ్నాయ జలవనరులను కూడా సమర్థవంతంగా వినియోగించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎండీ సూచించారు. తాత్కాలికంగా అవసరమైతే అదనపు పంపింగ్ సదుపాయాలు, ఫిల్ట్రేషన్ యూనిట్లు, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుకు నిధుల కొరత అడ్డంకి కాదని స్పష్టం చేశారు. ప్రజలకు తాగునీటి సరఫరా నిరంతరాయంగా కొనసాగించడం అత్యున్నత ప్రాధాన్యత అని, అవసరమైన నిధులు సమకూర్చేందుకు జలమండలి సిద్ధంగా ఉందన్నారు. గోదావరి, మంజీరా వ్యవస్థల్లో ఉన్న సాంకేతిక సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించడం ద్వారా అదనపు నీటి లభ్యతను పెంచే అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు. అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను సూచించారు.






**ట్యాంకర్ నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదు:**

హైదరాబాద్ నగరంలో తాగునీటి సరఫరాలో ట్యాంకర్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తున్నందున, ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ల నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని జలమండలి ఎండీ ఆదేశించారు. ఫిల్లింగ్ స్టేషన్లలో ఆన్‌లైన్ బుకింగ్ విధానం, ట్యాంకర్ల డెలివరీ, ట్రిప్పుల నిర్వహణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ప్రతిరోజూ సమీక్షించాలని సూచించారు. ట్యాంకర్ నిర్వహణలో నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం లేదా నిబంధనల అమలులో వైఫల్యం కనిపిస్తే సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు, అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**ప్రత్యామ్నాయ జలవనరులు, ట్రీటెడ్ వాటర్ వినియోగంపై ప్రత్యేక దృష్టి:**

ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, స్టేడియాలు, జైళ్లు, పెద్ద గేటెడ్ కమ్యూనిటీలు, ప్రైవేటు ఎస్టీపీలను గుర్తించి, శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని ఎండీ ఆదేశించారు. 50 కిలోలీటర్లకు పైగా సామర్థ్యం గల ప్రైవేటు ఎస్టీపీల యాజమాన్యాలతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించి, శుద్ధి చేసిన నీటిని ఉద్యానవనాలు, నిర్మాణ పనులు, ఇతర తాగునీరు అవసరం లేని అవసరాలకు వినియోగించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.

జలమండలి ఎస్టీపీల నుంచి ఉత్పత్తి అయ్యే శుద్ధి చేసిన నీటిని పారిశ్రామిక, నిర్మాణ, ల్యాండ్‌స్కేపింగ్ అవసరాలకు సరఫరా చేసే ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని, ఇందుకోసం ట్యాంకర్ల నమోదు, బ్రాండింగ్, ఆన్‌లైన్ బుకింగ్, స్థిరమైన ధరల విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని కనీసం 2 శాతం మేర పెంచగలిగితే, అంత మేర తాగునీటిని ఆదా చేసి అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే అవకాశం ఉంటుందని ఎండీ పేర్కొన్నారు.

అలాగే నగరంలో నిరంతర నీటి సరఫరా పొందుతున్న ప్రాంతాలు, అధిక వినియోగం ఉన్న కనెక్షన్లు, అవసరానికి మించి నీటిని వినియోగిస్తున్న ప్రాంతాలను గుర్తించి, సమాన పంపిణీ జరిగేలా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి చుక్క నీరు విలువైనదనే భావనతో ముందస్తు ప్రణాళిక, సాంకేతిక పరిజ్ఞానం, సమర్థవంతమైన నిర్వహణ, ప్రత్యామ్నాయ జలవనరుల వినియోగం ద్వారానే భవిష్యత్ నీటి అవసరాలను సమర్థంగా ఎదుర్కోగలమని ఎండీ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు.

**నీటి నాణ్యతపై రాజీ లేదు:**

కలుషిత నీటి సరఫరా విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యానికి తావు ఉండదని ఎండీ హెచ్చరించారు. ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి, అవసరమైతే నీటి సరఫరా నిలిపివేయడం, ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటిని అందించడం, ఫిర్యాదు పరిష్కరించి, పరీక్షల అనంతరం మాత్రమే సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మూడు రీజియన్ల ఈడీలు పంకజ, సామ్రాట్ అశోక్, సంతోష్, టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, ఆపరేషన్ డైరెక్టర్లు నారాయణ, వాస సత్య నారాయణ, ప్రభు, సీజీఎంలు, ట్రాన్స్ మిషన్, ఎలక్ట్రికల్, ఓ అండ్ ఎమ్, జీఎంలు, డీజీఎంలు ఇతర అధికారులు పాల్గొన్నారు.